# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 118 గురువారం 22 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## యోగ ద్వారా వైరుధ్యాలు చెరిపేయాలి



**న్యూయార్క్:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారత ప్రజలనుద్దేశించి అమెరికా నుంచి ప్రసంగించారు. వీడియో సందేశం ద్వారా మీ అందరితో కనెక్ట్ అవుతున్నానని, కానీ యోగా కార్యక్రమం మిస్ కావడం లేదన్నారు ప్రధాని మోదీ. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5.30 గంటలకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే భారీ యోగా కార్యక్రమంలో పాల్గొంటాను అన్నారు. భారత్ పిలుపు మేరకు ప్రపంచంలోని 180కి పైగా దేశాలు ఏకతాటిపైకి రావడం చారిత్రాత్మకం అని అభిప్రాయపడ్డారు. 2014లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతిపాదన వచ్చినప్పుడు రికార్డు స్థాయిలో దేశాలు మద్దతిచ్చాయి. అప్పటి నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా యోగా ప్రపంచ ఉద్యమంగా మారింది. ఓషన్ రింగ్ ఆఫ్ యోగాతో ఈ ఏడాది యోగా దే కార్యక్రమాలు మరింత ప్రత్యేకమయ్యాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వసుధైవ కుటుంబకం ఆధారంగా యోగా చేస్తున్నారు. యోగా మనకు ఆరోగ్యాన్ని, ఆయుష్‌ను, బలాన్ని ఇస్తుందని మన గ్రంథాల్లో చెప్పారు. మనలో ఎంతమంది యోగా శక్తిని అనుభవించారు? వ్యక్తిగత స్థాయిలో మంచి ఆరోగ్యం ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. యోగా శక్తివంతమైన సమాజాన్ని నిర్మిస్తుంది. స్వచ్ఛభారత్ వంటి

02


## నేను మోడీ అభిమానిని

**భారత్ లో మా వ్యాపారం విస్తరిస్తాం**

**ఎలన్ మస్క్**

**న్యూయార్క్:**

ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో తొలిరోజే ఓ అద్భుతమైన మీటింగ్ జరిగింది. టెస్లా, స్పేస్ ఎక్స్, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్ లో పెట్టుబడులు, టెక్నాలజీ విషయంలో సహాయం తదితర అంశాలపై ఇద్దరి మధ్య జరిగింది. టెస్లా వ్యవస్థాపకుడు, సీఈఓ ఎలన్ మస్క్ బుధవారం) ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు, ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోడీని ప్రశంసించారు. న్యూయార్క్‌లో ప్రధాని మోడీతో సమావేశం అనంతరం ఎలన్ మస్క్ మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధానికి దేశాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి టెస్లాను



02



## తమిళనాడులో 500 మద్యం దుకాణాలు మూసివేత

**చెన్నై:**

తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న 500 మద్యం షాపులను మూసి వేస్తున్నట్టు ప్రభుత్వ రిటైలర్ టాస్మాక్ బుధవారం వెల్లడించింది. తొలి విడతలో పాఠశాలలు, ఆలయాల సమీపంలో ఉన్న మద్యం షాపులను మూసివేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికల సమయంలో స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే డీఎంకే అధికారంలోకి వచ్చాక మద్యం విధానంలో కీలక మార్పులు చేశారు. కొన్ని నెలల కిందట ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేసి ఇటీవల ఈడీ అరెస్టు చేయడంతో గుండె సంబంధిత సమస్యతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సెంథిల్ బాలాజీ ఏప్రిల్‌లోనే మద్యం దుకాణాల మూసివేతపై ప్రకటన చేశారు.

02

## ఏపీలో వార్డు, గ్రామ సచివాలయాల్లో క్యాంపులు

**- జులై ఒకటి నుంచి ఫ్రీగా 11 సర్టిఫికెట్స్ అందజేత**

**హైదరాబాద్ :**

ఏపీ ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. ఇప్పటికే జగనన్నకు చెబుదాం ప్రోగ్రామ్‌తో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తోంది. వాటికి సంబంధిత శాఖలు రియాక్ట్ అవుతున్నాయి. దీనికి అనుబంధంగా జగనన్న సురక్ష అనే మరో కార్యక్రమం చేపట్టింది. జూన్ 23 నుంచి జరిగే ఈ




కార్యక్రమంలో ప్రభుత్వం సిబ్బందితోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొనేలా ప్రయత్నాలు చేస్తోంది.

02

## రెండ్రోజులు ఏపీలో పెద్ద వర్షాలు

**తెలంగాణకు ఇంకాస్త టైం**

**- ఐఎండీ వెల్లడి**

**హైదరాబాద్ :**

నైరుతి రుతుపవనాలు రాగల 2, 3 రోజుల్లో ద్వీపకల్ప దక్షిణ భారతదేశంలోని మరికొన్ని భాగాలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం అధికారులు మంగళవారం (జూన్ 21) ఓ ప్రకటనలో తెలిపారు. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య దిశ నుండి తెలంగాణ



02

## ప్రధాని మోడీకి బెదిరింపు కాల్స్

**న్యూఢిల్లీ :**

ప్రధాని నరేంద్ర మోదీని చంపేస్తామంటూ ఢిల్లీ పోలీసులకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రధానితో పాటు ఓ కేంద్రమంత్రిని, బిహార్ ముఖ్యమంత్రిని కూడా చంపేస్తామని బెదిరించారు. వెంటనే అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు ఆ కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయో ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. వరుస పెట్టి రెండు కాల్స్ రావడం వల్ల అంతా స్పెషల్‌గా ఓ టీమ్‌ని ఏర్పాటు చేసి విచారించారు. ముందు ఫోన్ చేసి బిహార ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను చంపేస్తామని బెదిరించిన ఆ వ్యక్తి...ఆ తరవాత మరోసారి కాల్ చేశాడు.



ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రినీ హత్య చేస్తామని వార్నింగ్ ఇచ్చాడు. ఇన్వెస్టిగేట్ చేసిన పోలీసులు ఆ యువకుడిని గుర్తించారు. ఆ యువకుడి పేరు సంజయ్ వర్మ అని తెలుస్తోంది. ప్రాథమికంగా అందిన వివరాల

02

## గ్రూప్-1 రద్దు కోరుతూ హైకోర్టు లో పిటిషన్

**హైదరాబాద్ :**

గ్రూప్-1 రద్దు కోరుతూ హైకోర్టు లో మరో పిటిషన్ దాఖలైంది. జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని ముగ్గురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకుండా, హాల్?టికెట్ నెంబర్, ఫొటో లేకుండానే ఓఎంఆర్ షీట్ ఇచ్చారని ఆ ముగ్గురు పిటిషన్‌లో పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్ష మళ్లీ నిర్వహించాలని పిటిషన్?లో కోర్టును అభ్యర్థించారు. ఈ నెల 11న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష సాఫీగా ముగిసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 994 కేంద్రాల్లో



02

# యోగ ద్వారా వైరుధ్యాలు చెరిపేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అంశాల్లో స్టార్టప్‌లకు గత కొన్నేళ్లుగా కనిపించిన అసాధారణ వేగం ఈ శక్తి ప్రభావాన్ని చూపిందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశ సంస్కృతి, సామాజిక నిర్మాణం, ఆధ్యాత్మికత, దార్శనికత ఎప్పుడూ కొత్త ఆలోచనలను స్వీకరించే, ఆదరిస్తుందన్నారు. ఎల్లప్పుడూ స్వాగతిస్తున్నామన్నారు. మనం భిన్నత్వాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నామని అలాంటి ప్రతి అవకాశాన్ని యోగా బలపరుస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యోగా ద్వారా మన వైరుధ్యాలు చెరిపేయాలి. యోగా ద్వారా మన అడ్డంకులను అధిగమించాలి. ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ ను ప్రపంచానికి అందించాలి. కర్మలో నైపుణ్యమే యోగం అని చెప్పారు. మనందరికీ ఈ మంత్రం చాలా ముఖ్యమైంది. యోగాతో మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ఈ తీర్మానాలను అలవర్చుకుంటామని విశ్వసిస్తున్నాను. ఆరోగ్యమే మహా భాగ్యందేశ్వవ్యాప్తంగా 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం నుంచి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో యోగా చేస్తున్నారు. యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌లో యోగా చేశారు. హమీర్ పూర్ లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకులకు అనురాగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై.. అందరితో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఆరోగ్యం కోసం యోగా అందరూ చేయాలని కోరారు.భారతీయ జనతా పార్టీ (బిజెపి) జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బుధవారం గురుగ్రామ్‌లోని తౌ దేవి లాల్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా హరిద్వార్‌లో యోగా చేశారు.జబల్‌పూర్‌లోని గ్యారీసన్ గ్రౌండ్‌లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, ఆయుష్ మంత్రి సర్బానంద్ సోనోవాల్ యోగా చేశారు. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్ పూణేలో, అశ్వినీ వైష్ణవ్ బాలాసోర్ లో జరిగిన కార్యక్రమంలో యోగా చేశారు.ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సాయంత్రం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. కాగా, ప్రతిసారీలాగే ఈసారి కూడా దేశంలోని నలుమూలల కూడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు తోడ్పాటునందించేందుకు యోగా సహకరిస్తుంది.

# తమిళనాడులో 500 మద్యం దుకాణాలు మూసివేత

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 31 నాటికి 5329 రీటైల్ మద్యం దుకాణాలు ఉండగా.. 500 దుకాణాలను తొలుత మూసివేసేందుకు గుర్తించినట్టు ఏప్రిల్ 12న సెంథిల్ బాలాజీ ప్రకటించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 20న ఇచ్చిన జీవోను ఈ సందర్భంగా తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) గుర్తు చేసింది. ఆ జీవో ఆధారంగానే 500 రీటైల్ మద్యం దుకాణాలను గుర్తించి జూన్ 22 నుంచి మూసివేస్తున్నట్టు తెలిపింది. మరోవైపు, ఈ నిర్ణయాన్ని ప్రతిపక్ష పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే) పార్టీ స్వాగతించింది. మిగిలిన దుకాణాలను సైతం గడువు లోపు మూసివేయాలని కోరింది.

# రెండ్రోజులు ఏపీలో పెద్ద వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని తెలిపారు. రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపారు. మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు అక్కడక్కడ వడగాల్పులు రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో వీచే అవకాశం ఉంది.తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో తీవ్ర వడగాలులు ఆదిలాబాద్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాలో అక్కడక్కడ వడగాలుల పరిస్థితులు నెలకొన్నాయి.“ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 39 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశ నుంచి గాలి వేగం గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది” అని వెదర్ బులెటిన్ లో పేర్కొ?న్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 49 శాతంగా నమోదైంది.ఆంధ్రప్రదేశ్ లోకి ప్రవేశించి వ్యాపిస్తున్న నైరుతి పవనాలు జూన్ 21, 22 తేదీల్లో మరింత చురుగ్గా పని చేస్తాయని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఇవాళ, రేపు అక్కడక్కడ భారీ వర్షాలు, మిగిలినచోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. జూన్ 21న మన్యం, అనకాపల్లి, అల్లూరి , కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేశారు. విజయనగరం, విశాఖపట్నం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, జూఖీ, సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడతాయని తెలిపారు.నైరుతి రుతు పవనాలు విస్తరించే అవకాశం ఉండటంతో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో జూన్ 21, 22 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమలో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 25 నాటికి వాయువ్య బంగాళాఖాతంలో ఆవర్తనం ఏర్పడి ఒడిశా మీదుగా పయనించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు

# నేను మోడీ అభిమానిని

(మొదటిపేజీ తరువాయి)

రమ్మని ఆహ్వానించారని అన్నారు.మోదీతో మీటింగ్ తర్వాత మాట్లాడిన ఎలన్ మస్క్...తాను మోదీకి అభిమానినని చెప్పారు. ప్రధాని మోదీతో సమావేశం చాలా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగిందన్న మస్క్..త్వరలో భారత్ పర్యటనను రానున్నట్లు ప్రకటించారు.
స్టార్ లింక్ ఇంటర్నెట్ ను ఇండియాకు తీసుకురావటం ద్వారా మారుమూల పల్లె ప్రాంతాలకు ఇంటర్నేట్ సేవలను అందించేందుకు అవకాశంపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు మస్క్ తెలిపారు.ప్రపంచంలోనే అతి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్, ఆ దేశంలో చాలా అవకాశాలు ఉన్నాయి. దేశం పట్ల ప్రధాని మోదీకి కూడా చాలా శ్రద్ధ ఉంది. అందుకే భారత్ రావాలని ఆయన ఒత్తిడి చేస్తున్నారు. అందుకే భవిష్యత్ ఇండియాను తలుచుకుంటే చాలా ఆనందంగా ఉంది. చాలా సంవత్సరాల క్రితం మోదీ తమ ఫ్రెమాంట్ కర్మాగారాన్ని సందర్శించారని 2015 నాటి విషయాన్ని గుర్తు చేశారు మస్క్.ఎలన్ మస్క్ మాట్లాడుతూ మోదీ నిజంగా దేశం కోసం మంచి పనులు చేయాలనుకుంటున్నారని నేను చెప్పగలను. కొత్త కంపెనీలను ఓపెన్ మైండ్‌తో ఆహ్వానించి వారికి అండగా నిలవాలనుకుంటున్నారు. భారత్‌కు ప్రయోజనం కలిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ట్విటర్ విషయంపై కూడా మస్క్ మాట్లాడారు. “స్థానిక ప్రభుత్వ నియమాలకు కట్టుబడి ఉండటం తప్ప ట్విట్టర్‌కు వేరే మార్గం లేదు. మేము ఆయా ప్రభుత్వ చట్టాలను పాటించకపోతే, సంస్థను మూసివేయాల్సి ఉంటుంది. కాబట్టి మనం చేయగలిగినది ఉత్తమమైంది. ఏ దేశంలోనైనా చట్టానికి అనుగుణంగా పనిచేయడం, అంతకు మించి చేయడం అసాధ్యం. చట్టం ప్రకారం సాధ్యమయ్యే వాక్‌స్వేచ్ఛను అందించడానికి మేము మా వంతు కృషి చేస్తాం” అన్నారు. ఎలాన్ మాస్క్ మాట్లాడుతూ, “నేను వచ్చే ఏడాది భారత్‌లో సందర్శించాలని ప్లాన్ చేస్తున్నాను. టెస్లా భారతదేశంలోకి ప్రవేశించబోతుందని విశ్వసిస్తున్నాను. మద్దతు ఇచ్చినందుకు మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో భారతదేశంలో గణనీయమైన పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.”ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్ టైసన్ ఏమన్నారంటే..ప్రధాని మోడీతో భేటీ అనంతరం.. ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్ టైసన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.
“ప్రధాని మోదీకి ఆకాశమే హద్దు కాదు.. శాస్త్రోక్తంగా ఆలోచించే లీడర్‌తో భేటీ అవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది.. చాలా మంది ప్రపంచ నాయకులకు ప్రాధాన్యతలు అసమతుల్యత కావచ్చు, కానీ ప్రధాని మోడీ పరిష్కారాలతో సహా అనేక విషయాలపై శ్రద్ధ వహిస్తారు.. భారతదేశం సాధించగలిగే శక్తికి పరిమితి లేదని చెప్పినప్పుడు నేను ఒంటరిగా లేను అనిపించింది” అని పేర్కొన్నారు.వ్యాపారవేత్త రే డాలియో..ప్రఖ్యాత పెట్టుబడిదారుడు, విశ్లేషకుడు రే డాలియో ప్రధానమంత్రిని కలిసిన తర్వాత సంతోషం వ్యక్తంచేశారు. “ప్రధాని నరేంద్ర మోడీ అన్ని విషయాలపై సమగ్రంగా మాట్లాడుతారు.. భారతదేశ సమయం వచ్చినప్పుడు వెంటనే చెబుతారు.. భారతదేశం సంభావ్యత అపారమైనది.. మీరు ఇప్పుడు రూపాంతరం చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న సంస్కర్తను కలిగి ఉన్నారు.. భారతదేశ సమయం వచ్చింది.. ప్రధాని మోడీ చాలా అవకాశాలను సృష్టించే తరుణంలో ఉన్నారు” అని పేర్కొన్నారు.పాల్ రోమర్ ఏమన్నారంటే..నోబెల్ బహుమతి గ్రహీత పాల్ రోమర్ ప్రధానిని కలిసిన తర్వాత కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ఏదైనా నేర్చుకున్నప్పుడు.. “భారతదేశం ఏమి చేస్తుందో దాని ద్వారా నేర్చుకోగలుతాను.. ఆధార్ వంటి ప్రోగ్రామ్‌ల ద్వారా భారతదేశం ప్రామాణీకరణ ముందు ప్రపంచానికి మార్గాన్ని చూపుతుంది. ఖఓ దానిని చాలా బాగా వ్యక్తీకరించారు. ఆ పట్టణీకరణ సమస్య కాదు. ఇది ఒక అవకాశం. నేను దీనిని నినాదంగా తీసుకుంటాను.” అని తెలిపారు

# ప్రధాని మోడీకి బెదిరింపు కాల్స్

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం...ఆ యువకుడి కుటుంబ సభ్యులనూ పోలీసులు విచారించారు. రాత్రి నుంచి తాగుతూనే ఉన్నాడని వాళ్లు వెల్లడించారు. ప్రస్తుతానికి సంజయ్ వర్మ పరారీలో ఉన్నాడు. ఢిల్లీలోని మదీపూర్‌లో ఉంటున్న సంజయ్ వర్మ..మద్యం మత్తులో ఇలా బెదిరించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. అరెస్ట్ చేసేందుకు అన్ని చోట్లా వెతుకుతున్నారు.

# ఏపీలో వార్డు, గ్రామ సచివాలయాల్లో క్యాంపులు

(మొదటిపేజీ తరువాయి)

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయబోతోంది. ఈ కార్యక్రమాన్ని జులై 1 నుంచి స్టార్ట్ చేయనుంది. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేయడమే ఈ శిబిరాల లక్ష్యం. స్పాట్‌లోనే సర్టిఫికేట్స్ ఇచ్చే కార్యక్రమం నెల రోజుల పాటు సాగనుంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణ పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు దీనికి సంబంధించిన విధివిధానాలను అధికారులు ఇప్పటికే వివరించారు. అందులో భాగంగా నిర్వహించే శిబిరాలకు మండలస్థాయి అధికారులంతా హాజరుకావాల్సి ఉంటుంది. జులై 1 నుంచి సచివాలయాల వారీగా శిబిరాలను ఏర్పాటు చేయబోతున్నారు. ఆయా మండల అధికారులు చర్చించుకొని ప్రత్యేక షెడ్యూల్ ప్రకటిస్తారు. శిబిరాల్లో ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎలాంటి సర్టిఫికేట్స్ ఇస్తారు.. ఏ అంశాలు ప్రస్తావించాలనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించబోతున్నారు. ప్రతి వార్డు గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకొని శిబిరాలకు రప్పించాల్సి ఉంటుంది. జూన్ 24వ తేదీ నుంచి ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తారు. సర్టిఫికేట్స్ జాబితాను కూడా సేకరిస్తారు. ప్రతి మండలంలో రెండు వేర్వేరు టీంలను ఏర్పాటు చేస్తారు. ప్రతి టీంలో ముగ్గురు అధికారులు ఉంటారు. 24 గ్రామాల కంటే ఎక్కువ ఉంటే మూడు టీంలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎక్కువ వార్డు సచివాలయాలు ఉండే నగరాలు, సిటీలకు దగ్గరగా ఉండే సచివాలయం క్లస్టర్‌గా చెప్తారు. దీని పరిధి? ఐదు వార్డు సచివాలయాలు ఉంటాయి. క్యాంపుల పర్యవేక్షణకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులు ఉంటారు. వారిని జిల్లా కలెక్టర్లు నియమిస్తారు. గ్రామ సచివాలయాల భవనాల్లో లేదా... సమీప ప్రభుత్వ బిల్డింగ్‌లోనే క్యాంపులు నిర్వహించారు. ఏ రోజు ఏ సచివాలయం పరిధిలో క్యాంపు నిర్వహిస్తున్నారో ముందస్తుగా అందరికీ తెలిసేలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టబోతున్నారు. దీనికి అనుగుణంగానే సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ ఇస్తారు. సచివాలయాల వద్ద నిర్వహించే క్యాంపుల్లో 11 సర్వీసులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదని ప్రభుత్వం పేర్కొంది. మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి స్టాట్యుటరీ చార్జీలు వసూలు చేస్తారు.క్యాంపుల్లో అందించే సర్టిఫికేట్స్ ఇవేఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు) ఆదాయ ధ్రువీకరణ పత్రం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్‌మరణ ధ్రువీకరణ పత్రం మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ , మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్ వివాహ ధ్రువీకరణ పత్రం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్ కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ) కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు తదితరాలను అందజేస్తారు.

# గ్రూప్-1 రద్దు కోరుతూ హైకోర్టు లో పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

ఈ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా 2,33,248 మందే హాజరయ్యారు. హాజరు శాతం 61.37గా నమోదైంది. టీఎస్‌పీఎస్సీ (లో లీకేజీ వ్యవహారం కారణంగా ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో అన్ని పరీక్ష కేంద్రాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.నిబంధలను కఠినంగా అమలు చేశారు. గత గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోగా ఈసారి అలా చేయలేదు.

# యాసిడ్ దాడిలో గాయపడిన మహిళ మృతి

**ఏలూరు :**

ఏలూరు యాసిడ్ దాడిలో గాయపడిన మహిళ మృతి చెందింది. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఎడ్ల ఫ్రాన్సినా మృతి చెందింది. నిన్న ఆమె పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్‌పై ఉంచి వైద్యం అందించారు. గత రాత్రి ఫ్రాన్సినా మృతి చెందింది. ఈ నెల 13వ తేదీ రాత్రి స్కూటీపై వస్తున్న ఫ్రాన్సినాపై కొందరు యాసిడ్ దాడికి పాల్పడ్డారు. ఆమెకు మొదట ఏలూరు ఆసుపత్రిలోనూ, తరువాత విజయవాడ ఆసుపత్రిలోనూ ఉంచి చికిత్సను అందిస్తున్నారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ప్రధాన నిందితుడు బోడ నాగ సతీష్ కు బాధితురాలి సోదరి సౌజన్యతో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలోనే తమకు అడ్డుగా ఉందనే కోపంతో ఫ్రాన్సినాపై నిందితుడు నాగ సతీష్ యాసిడ్ దాడి చేయించాడు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు.
ప్రైవేటు డెంటల్ క్లినిక్‌లో రిసెప్షనిస్టుగా పనిచేస్తున్న ఫ్రాన్సినా వారం క్రితం రాత్రి 9 గంటల ప్రాంతంలో స్కూటర్‌పై ఇంటికి వెళుతుండగా ఇద్దరు ఆగంతకులు యాసిడ్ పోశారు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కంటిచూపును సైతం కోల్పోయింది. ఏలూరులోని విద్యానగర్ మానిస్ట్రీ దగ్గరలో యడ్ల ఫ్రాన్సిక (35) నివాసం ఉంటోంది. ఆమె భర్త ఆంజనేయులుతో ఏడాది క్రితం గొడవ కారణంగా వేరుగా ఉంటోంది. ఆంజనేయులు రాజమండ్రిలో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. ఫ్రాన్సిక తన ఐదేళ్ల కుమార్తె స్మైలీతో తన పుట్టింటివారితోనే ఉంటుంది. రెండు నెలల క్రితం విద్యానగర్‌లో ఒక డెంటల్ క్లినిక్‌లో రిసెప్షనిస్టుగా చేరింది. మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో డ్యూటీ దిగి తన స్కూటర్‌పై ఇంటికి వెళుతుండగా ఇంటి సమీపంలోని మానిస్ట్రీ దగ్గర గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై ఆగి అకస్మాత్తుగా ఫ్రాన్సికపై యాసిడ్ పోశారు. ఆమె కేకలు వేస్తూ సమీపంలోని ఇంటి వద్దకు వెళ్ళిపోయింది. ఆమె చెల్లి యడ్ల సౌజన్య, కుటుంబ సభ్యులు వెంటనే ఆమెపై నీళ్లు పోసి కాలిపోయిన దుస్తులను మార్చి మరో స్కూటర్‌పై ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆమె కంటి చూపును పూర్తిగా కోల్పోయినట్లు గుర్తించారు.

# కామినేని ఆస్పత్రి చైర్మన్ ఇంట్లో ఈడీ రైడ్స్

**హైదరాబాద్ :**

తెలంగాణలో మరోసారి ఎన్‌ఫోర్స్ మెంట్ దాడులు సంచలనం సృష్టించాయి. తాజాగా కామినేని ఆస్పత్రి ఛైర్మన్ సూర్యనారాయణ, ఎండీ శ?రీధర్ నివాసాలపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. కేవలం ఇళ్లలోనే కాకుండా కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో కూడా ఈడి అధికారుల సోదాలు చేస్తున్నారు. ఉదయం నుంచి ఈ తనిఖీలు సాగుతున్నాయి. ప్రతి ఫైలును క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. మెడికల్ కళాశాలతోపాటు యాజమాన్యం ఆస్తులపై ఆరా తీస్తున్నారు. షామీర్ పేటలోని మెడిసిటీ కళాశాల ఏరియాలో అధికారులు దాడులు చేస్తున్నారు. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. మొత్తం రెండు టీంలుగా విడిపోయి మరీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు .రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 చోట్ల ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. బషీర్ బాగ్ లోని ఈడీ ఆఫీసు నుంచి 11 బృందాలుగా ఈడీ అధికారులు బుధవారం ఉదయం బయల ుదేరారు. ఈడీ బృందాలతోపాటు సీఆర్పీఎఫ్ బలగాలు కూడా వారి వెంట ఉన్నాయి. భాగ్యనగరంతో పాటు నల్లొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కార్ఖానా, చౌటుప్పల్, జడ్చర్ల, పీవీ ఎక్స్ ప్రెస్ వే, గచ్చిబౌలి, ఓఆర్ఆర్, శామీర్ పేట వైపు ఈడీ బృందాలు వెళ్లాయి. 10 మెడికల్ కాలేజీలపై దాడులుతెలంగాణ వ్యాప్తంగా ఉన్న పది మెడికల్ కాలేజీలపై ఈడీ ఫోకస్ పెట్టింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లో తనిఖీలు చేస్తోంది. కాలేజీలతోపాటు ఆ యజమాన్యాల నివాసలు ఆఫీస్‌లలో సోదాలు చేస్తోంది. ప్రస్తుతం తనిఖీ జరుగుతున్న కాలేజీలు ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ, కామినేని మెడికల్ కాలేజీమల్లారెడ్డి మెడికల్ కాలేజీబీసీఏ మెడికల్ కాలేజీ మెడిసిటీ మెడికల్ కాలేజీ ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ కామినేని ఆస్పత్రి ఛైర్మన్ సూర్యనారాయణ, ఎండీ శ?రీధర్ నివాసాలపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. కేవలం ఇళ్లలోనే కాకుండా కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో కూడా ఈడి అధికారుల సోదాలు చేస్తున్నారు. ఉదయం నుంచి ఈ తనిఖీలు సాగుతున్నాయి. ప్రతి ఫైలును క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. మెడికల్ కళాశాలతో పాటు యాజమాన్యం ఆస్తులపై ఆరా తీస్తున్నారు. షామీర్ పేటలోని మెడిసిటీ కళాశాల ఏరియాలో అధికారులు దాడులు చేస్తున్నారు. ఫిల్మ్ నగర్ లోని ప్రతిమా కార్పొరేట్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

# అవినాష్ ను చుట్టుముట్టేస్తున్న వివేకా కేసు

**కడప :**

ఏపీలో ఎన్నికలకు ఇంకా ఇంకా తొమ్మిది నెలల సమయం ఉంది. ఇప్పటి రాజకీయాలను బట్టి చూస్తే ఇది చాలా తక్కువ సమయం. అందుకే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఈ విమర్శల దాడిలో మనకి ఎప్పటికప్పుడూ వినిపించే మాట వివేకా హత్య కేసు. మాజీ సీఎం వైఎస్ఆర్ కు స్వయానా తమ్ముడు, ఇప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డికి చిన్నాన్న అయిన వైఎస్ వివేకానంద రెడ్డి గత టీడీపీ ప్రభుత్వ హయంలో హత్య కాబడిన సంగతి తెలిసిందే. హత్యకు గురైన వివేకా ఇంట్లోనే ఇప్పుడు అధికారం ఉండడం.. హత్య టీడీపీ హయంలో జరగడం.. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ నేతలు.. ఆ హత్యను టీడీపీ కుట్రగా ఫోకస్ చేయడంతో ఇప్పుడు అదే కేసు విచారణకు వచ్చేసరికి ఎవరికి వారికి అస్త్రాలు దొరికినట్లయింది. ఇప్పటికే ఎన్నో మలుపులు, అంతకి మించి కుదుపులు చోటు చేసుకున్న వివేకా హత్యకేసు క్లైమాక్స్ కి చేరింది. క్లైమాక్స్ కి చేరిందనే మాట చాలా కాలంగా వినిపిస్తున్నా.. గడువులు విధించి కేసు దర్యాప్తు పూర్తి చేయాలనీ న్యాయస్థానాలు ఆదేశాలిచ్చినా.. ఈ కేసు ఇంకా ఇంకా సాగుతూనే వచ్చింది. ఇంకా చెప్పాలంటే ఈ కేసు సాగదీత కోసం ఓ వర్గం సర్వశక్తులూ ఒడ్డింది. ఆ విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కూడా చూస్తూనే ఉన్నారు. అయితే ఈసారి క్లైమాక్స్ కు చేరింది అంటే చేరింది అంతే. దాని వెనక కారణాలు కూడా లేకపోలేదు. నిన్న మొన్నటి వరకు ఈ కేసు సాగదీతలో కేంద్రం అంతో ఇంతో సాయపడుతోందని ఢిల్లీ నుండి గల్లీ వరకూ కోడై కూసింది. విశ్లేషకుల నుండి అతి సామాన్య ప్రజల వరకూ అందరి నోటా ఈ మాటే వినిపించింది. అయితే, ఇప్పుడు కేంద్రంలో పరిస్థితులు మారాల్సిన సమయం వచ్చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఇప్పుడు పాత మిత్రుల అవసరం వచ్చింది పడింది. కర్ణాటక ఎన్నికల ఫలితాల పుణ్యమా అని దేశవ్యాప్తంగా బీజేపీ పాత మిత్రుల వైపు చూస్తోంది. తమతో కలిసి వచ్చే స్నేహితులకు చేయి అందించాలని బీజేపీ పెద్దలే రాష్ట్ర నాయకత్వాలకు సూచనలు, సలహాలు ఇచ్చేశారు. ఇప్పటికే జనసేనతో దోస్తీకి ఫిక్సయిపోయిన తెలుగుదేశం తాజాగా చంద్రబాబు అమిత్ షా భేటీ తర్వాత ఆల్ మోస్ట్ ఇక పాత అలియన్స్ కి రాజమార్గం పడ్డట్లేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈక్రమంలో ఇకపై వివేకా కేసులో కేంద్రం నుండి సాయం అంటే ఎడారిలో నీటి ఊటే అవుతుంది. అదే జరిగితే సరిగ్గా ఎన్నికలకు ముందు వైసీపీకి తప్పించుకోలేని జంజాటమే అవుతుంది. సరిగ్గా గత ఎన్నికల సమయంలో వైసీపీకి, జగన్ మోహన్ రెడ్డికి కలిసి వచ్చిన అంశాలలో వివేకా హత్యకేసు ప్రధానమైనది అనే దానిలో ఎలాంటి సందేహం లేదు. రాజకోట లాంటి ఇంట్లో అతి కిరాతకంగా జరిగిన ఈ హత్యను వారికి తగ్గట్లుగా మలుచుకోవడంతో ఆ ఎన్నికలలో వైఎస్ కుటుంబం, వైసీపీ పార్టీ బంపర్ మెజార్టీ సాధించింది. అయితే సరిగ్గా ఇప్పుడు మళ్ళీ ఎన్నికల సమయానికి అదే కేసు వైసీపీ మెడకి చుట్టుకోనుందా అంటే నిస్సందేహంగా ఔనని చెప్పవచ్చు. అప్పుడు వైసీపీకి ఈ కేసు ఏ స్థాయిలో ఎన్నికల సమరంలో సానుభూతిని ఏరులై పారించిందో.. ఇప్పుడు టీడీపీ జగన్ మోహన్ రెడ్డిని నేరస్తుడిగా ముద్ర వేయడంలో అదే స్థాయిలో సర్వశక్తులు ఒడ్డుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే 2014 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసేందుకు టీడీపీ రూ.వెయ్యి కోట్ల ప్రచారాన్ని ఏ విధంగా హైలెట్ చేసిందో.. ఈసారి జగన్ నేరస్థుడు అనేలా హైలెట్ చేయడం తథ్యం. నిజానికి ఈ హత్య ఎవరు చేశారు.. ఎవరు చేయించారు అనేది కోర్టులు, శిక్షలకే పరిమితం. కానీ రాజకీయాలలో చేసే ఆరోపణలలో బలం ఎటువైపు ఉంటే అటే ప్రజలు అదే నమ్మే ఛాన్స్ ఉంటుంది. ఆ లెక్కన ఈ కేసులో దాదాపు ఐదేళ్ల విచారణ, అప్పటి నుండి జరిగిన పరిణామాలు అన్నీ కూడా టీడీపీకి అనుకూలంగా, వైసీపీకి వ్యతిరేకంగానే ఉన్నాయి. అందులో ప్రధానంగా సీఎం జగన్ కు మరో చిన్నాన్న కొడుకైన ఎంపీ అవినాష్ ఈ కేసులో కీలక సూత్రధారిగా దర్యాప్తు సంస్థ సీబీఐ ఇప్పటికే తేల్చి చెప్పడం సీఎం జగన్ ను దెబ్బకొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. అంతేకాదు, ఈ కేసులో అవినాష్ తప్పించుకునేందుకు అప్పటి నుండి వేసిన ఎత్తులు కూడా వైసీపీకి తీరని నష్టమే అవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే తమ్ముడిని కాపాడేందుకు స్వయంగా సీఎంనే అధికారాన్ని అడ్డం పెట్టుకుని చే యాల్సిందంతా చేస్తున్నారనే ప్రచారం ప్రజలలోకి బలంగా వెళ్లిపోయింది. దీనిని బట్టి చూస్తే రానున్న ఎన్నికలలో వైసీపీకి వ్యతిరేక పవనాలు వీస్తే కనుక అందులో అవినాష్ వాటాయే సింహభాగంగా ఉంటుందని చెప్పుకోవచ్చు. జూన్ నెలాఖరునే ఈ కేసు దర్యాప్తు ముగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన నేపథ్యంలో.. సిబిఐ అనుమానించిందే నిజమైతే.. ఆ తర్వాత ఏం జరిగినా అది జగన్ కు గ్రహపాటే!

# కుప్పకూలిన ఫ్లైఓవర్..పలువురికి గాయాలు

**రంగారెడ్డి**

ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్ లో నూతన ఫ్లయిఓవర్ నిర్మాణంలో అపశృతి చోటు చేసుకుంది. నిర్మాణంలో వున్న ఫ్లై ఓవర్ కుప్పకూలింది. ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. వారిని ,ఆస్పత్రికి తరలించారు. ఘటన అర్ధ రాత్రి ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. ఫ్లైఓవర్ కూలిపోయిన ప్రాంతాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లైఓవర్ కూలిపోయిన ఘటన లో ఉన్నతాధికారులతో దర్యాప్తు చేపిస్తాం. దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్ష పడేలా చేస్తాం. గాయపడిన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్య మందేలా మాట్లాడుతున్నానని అన్నారు. క్షతగాత్రులు యుపి కి చెందిన రోహిత్ కుమార్(25), పునీత్ కుమార్ (25), శంకర్ లాల్(25), రవికుమార్(26), బీహార్ కు చెందిన జితేందర్ కుమార్(26), హరేరామ్(22), విక్కి కుమార్(23), రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇంజనీర్ గోపాల కృష్ణ(29).

# కొమరోలు మండలంలో పాముల హల్ చల్

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో ఇటీవల కాలంలో నాగుపాములు ఎక్కువగా సంచరిస్తున్నాయి. భూ వేడి తాపానికి తట్టుకోలేక పాములు పొలాలలో ఇండ్ల వద్ద చల్లగా ఉండే ప్రదేశాల కోసం వస్తున్నాయి. అందులో భాగంగా మండల పరిధిలోని హసినాపురం ,తాటిచెర్ల గ్రామాల మధ్య పొలాల వైపు సేద తీరడానికి ఓ నాగుపాము రాగా రెండు కుక్కలు పామును దాదాపు గంట పాటు నిలేశాయి. ఇరువైపులా కుక్కలు పాము మీదకే అరుస్తూ దాడికి ప్రయత్నించగా పాము ఏ మాత్రం చలించకుండా అలాగే ఉండిపోయింది. దాదాపు గంట తర్వాత కుక్కలు వెళ్లిపోవడంతో పాము పొలాల వైపు వెళ్లిపోయిందని స్థానికులు తెలిపారు. ఇది ఇలా ఉండగా అల్లినగరం గ్రామంలో ఇటీవల కాలంలో సమీప ప్రాంతం నుంచి జాతీయ పక్షి నెమలి దాహార్తి తీర్చుకోవడం కోసం గ్రామంలోకి అడుగు పెట్టింది. చెట్ల పైన ,ఇండ్లపైన తిరుగుతూ దాదాపు పది రోజుల పాటు గ్రామస్తులను సందడి చేసింది. ఇటీవల కాలంలో అది ఎక్కడికో వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. మరోవైపు దాహార్తి కోసం కొత్త రకం పిచ్చుకలు ఇళ్ల వద్దకు వచ్చి దాహార్తిని తీర్చుకుంటున్నాయి.

# పాలమూరులో అవతార పురుషుడు

**మహబూబ్ నగర్ :**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి అంటుటారు. అయితే.. ఇప్పుడు ఆ శ్రీనివాసుడే ప్రజల కష్టాలు స్వయంగా తీర్చేందుకు మానవ అవతారంలోకి వచ్చాడు. ఇది ఎవరో కాదు.. సాక్షాత్తు ఆ అవతారపురుషుడే సెలవిచ్చాడు. శేషతల్పంపై.. ఇద్దరు లక్ష్ములతో అచ్చం శ్రీమహావిష్ణువుగా భక్తులకు దర్శనం ఇస్తూ.. తన చుట్టూ తిరిగితే చాలు ఎన్ని కష్టాలున్నా.. ఇట్టే మాయం చేస్తానని ఓపెన్‌గానే చెప్తున్నాడు. కష్టాలు తీర్చే కలియుగ దైవమే భూమి మీదికి.. అదీ మానవ అవతారంలో వస్తే ఇంకేమైనా ఉందా.. ఆ అవతార పురుషుడిని దర్శించుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. కుప్పలు కుప్పలుగా క్యూకట్టేసి మరీ.. దర్శించుకుని పులకించిపోతున్నారు. అయితే.. ఈ అవతార పురుషుడు కొలువుదీరింది ఎక్కడో కాదు.. తెలంగాణలోని పాలమూరు జిల్లాలోనే. అలాగని.. ఆయన తెలుగువాడు కాదు.. ఆ తమిళనాడుకు చెందిన వ్యక్తి. “మానవ రూపంలో ఉన్న శ్రీనివాసున్ని నేను.. నా చుట్టూ తిరిగితే మీ కష్టాలు ఇట్టే మాయం అవుతాయి. నేనే పరమాత్ముడిని.. అవతారపురుషుడిని.. నా చెంతకు రండి.. నేనే దేవుడ్ని..” అంటూ తమిళనాడుకు చెందిన రంగనాథం అనే వ్యక్తి జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం కొండాపురం స్టేజ్ దగ్గర కొలువుదీరాడు. సాక్షాత్తు విష్ణుమూర్తి అవతారంలో.. శేషతల్పంపై నిద్రిస్తూ తన ఇద్దరు భార్యలను లక్ష్మి అమ్మవారి అవతారాల్లో చూపుతూ ప్రజలను ఆకర్షిస్తున్నాడు. అయితే.. తనలో గోవిందుడు కొలువు దీరాడని... తానే దేవుడ్ని అని.. రోగమేదైనా ఇట్టే నయం చేస్తానంటూ ప్రజలకు అభయమిస్తున్నాడు. అవతారపురుషుడి మాటలు నమ్మిన జనం.. కుప్పలు తెప్పలుగా వెళ్తున్నారు. భక్తుల రద్దీ ఎంతగా ఉందంటే.. అక్కడ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందంటే అర్థం చేసుకోవచ్చు. ఇలా అయితే కాదని.. ఆ అవతార పురుషుడిని పోలీసులు మరో ప్రాంతానికి తరలించారు. భక్తులు పిచ్చిగా నమ్ముతున్న ఆ అవతార పురుషుని అసలు కథను పోలీసులు బయటపెట్టేశారు. ఈ దొంగ బాబాకు గతంలోనే కౌన్సెలింగ్ ఇచ్చామని.. అయినా తన తీరులో మార్పు లేదని స్థానిక ప్రజలకు వివరించారు.

# ఆదాయంలో తెలంగాణ నయా రికార్డు

**హైదరాబాద్ :**

తెలంగాణా రాష్ట్రంలోని ప్రజల తలసరి ఆదాయం దేశంలోనే టాప్ రేస్ లో దూసుకుపోతోంది. దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణా రాష్ట్రంలోని ప్రజల తలసరి ఆదాయం దాదాపు రెండురెట్లు మెరుగ్గా ఉందని ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయి. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజల ఆదాయం మెరుగుపడుతున్నట్టు ఈ రిపోర్ట్స్ సూచిస్తున్నాయి. తలసరిఆదాయం అంటే ఒక భౌగోళిక ప్రాంతం లేదా దేశంలో ప్రతి వ్యక్తి సంపాదించిన డబ్బు మొత్తాన్ని కొలవడానికి ఉపయోగించే ఒక పదం అని చెప్పవచ్చు. ఇది ఒక నిర్దిష్ట ప్రాంతంలో సగటున ప్రతి వ్యక్తి ఆదాయాన్ని అర్థం చేసుకోవడానికి అలాగే ఆ ప్రాంతంలో జీవన నాణ్యతను పరిశీలించడానికి కూడా ఉపయోగించవచ్చు. ఒక దేశం తలసరి ఆదాయాన్ని దేశం మొత్తం ఆదాయాన్ని దాని జనాభాతో భాగించడం ద్వారా లెక్కిస్తారు. అదేవిధంగా రాష్ట్రాల వారీగా కూడా ఈ లెక్కలు వేస్తారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ డేటా ప్రకారం, తెలంగాణ తలసరి ఆదాయం దేశంలోనే అత్యధికంగా జాతీయ సగటు కంటే దాదాపు రెండు రెట్లు ఎక్కువగా ఉంది. జాతీయ తలసరి ఆదాయ సగటు రూ.1.72 లక్షలుగా ఉండగా.. అది తెలంగాణా రాష్ట్రం విషయంలో రూ.3.08 లక్షలుగా ఉంది. గత దశాబ్ద కాలంలో తెలంగాణ ఆర్థికాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం రాష్ట్రంలో తలసరి ఆదాయం ప్రస్తుత ధరల ప్రకారం జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. తెలంగాణ ఏర్పడిన 2014-15లో తలసరి ఆదాయంలో రాష్ట్రం 11వ స్థానంలో ఉంది. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో తలసరి ఆదాయంలో సగటు వృద్ధి రేటు 12.1 శాతంగా ఉందని, ఇది దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధికమని ఆ రిపోర్ట్ పేర్కొంది. ఇక రాష్ట్రంలోనే, రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం అత్యధికంగా రూ.7.58 లక్షలు కాగా, వికారాబాద్ రూ.1.54 లక్షలతో అట్టడుగున ఉంది. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి 2014-15లో రూ.5.05-లక్షల కోట్ల నుంచి 2022-23లో రూ.12.93-లక్షల కోర్‌కి పెరిగింది. తెలంగాణా జాతీయ ఉఆఖలో రాష్ట్రం 5 శాతం వాటాను కలిగి ఉంది. ఇదిలా ఉంటే.. తలసరి ఆదాయం పరంగా తెలంగాణా నిలకడగా ఎదుగుతూ వచ్చింది. 2014-15లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104 గా ఉండగా అది 2022-23 నాటికి రూ.3,08,732లకు పెరిగింది. కోవిడ్ సమయంలోనూ తెలంగాణా తలసరి ఆదాయం పెద్దగా ప్రభావం కాలేదు. కోవిడ్ ముందు అంటే 2019-20 సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 2,31,326లుగా ఉండగా అది 2020-21 సంవత్సరంలో కోవిడ్ కారణంగా రూ.2,25,687 లుగా ఉంది. అంటే ఈ సమయంలో కూడా తెలంగాణా రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం నిలకడగానే ఉందని చెప్పవచ్చు. 2014-15 నుంచి ఇప్పటివరకూ తెలంగాణా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం ఎలా ఉందో ఈ చార్ట్ చూసి తెలుసుకోవచ్చు. 2023-24 బడ్జెట్‌ను సమర్పిస్తూ, రాష్ట్ర ఆర్థిక మంత్రి టి హరీష్ రావు “తెలంగాణ తలసరి ఆదాయం 2013-14 నుంచి 1,12,162 నుంచి 2022-23 నాటికి 3,17,115 పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇది జాతీయ తలసరి ఆదాయం 1,70,620 కంటే 86 శాతం ఎక్కువ. ఇది స్పష్టంగా తెలంగాణలో జరుగుతున్న గణనీయ అభివృద్ధికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇదేమీ అంత సులభంగా సాధించిన విజయం కాదు. దీని వెనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిరంతర కృషి, విజన్ ఉన్నాయి. ఇక తెలంగాణ సాధించిన ఈ రికార్డు అభివృద్ధికి ఏఏ రంగాలు ఎంత తోడ్పడ్డాయి అనే విషయాన్ని ఒకసారి పరిశీలిద్దాం..తెలంగాణా ప్రజల తలసరి ఆదాయం ఇలా రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రాథమిక రంగం ఎంతో సహకరించింది. ప్రాథమిక రంగం అంటే వ్యవసాయం, అటవీ, ఫిషరీస్ విభాగాలు. వీటి నుంచి 2014-15 లభించిన సహకారం 19.5% తో పోలిస్తే.. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23లో 21.1% గా ఉంది. 2022-23లో ప్రాథమిక రంగం వృద్ధి రేటు 2014-15లో దాని వృద్ధి రేటు కంటే దాదాపు 7 రెట్లు ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. దీనికి ప్రభుత్వం తీసుకువచ్చిన పలు పథకాలు కారణంగా నిలిచాయి. ముఖ్యంగా ప్రభుత్వం వ్యవసాయం పై పెట్టిన ఫోకస్ సత్ఫలితాలు ఇచ్చిందని చెప్పవచ్చు. ఇక సెకండరీ సెక్టార్ అంటే తయారీ, నిర్మాణం, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా,ఇతర యుటిలిటీస్ నుంచి కూడా లభించిన సహకారం దేశంలోనే టాప్ స్థాయిలో తెలంగాణా నిలబడటానికి ఊతం ఇచ్చింది. ప్రస్తుత ధరల ప్రకారం, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర వినియోగ సేవలు అత్యధికంగా నమోదయ్యాయి. సెకండరీ సెక్టార్‌లోని అన్ని సబ్ సెక్టార్‌లలో 2014-15 నుంచి 2022-23 వరకు 186.2% వృద్ధి రికార్డ్ అయింది. తృతీయ రంగం అంటే వాణిజ్యం, మరమ్మతులు, హోటళ్లు, రెస్టారెంట్లు, రియల్ ఎస్టేట్, నివాసం, యాజమాన్యం, వృత్తిపరమైన సేవలు, రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ అలాగే ప్రసారానికి సంబంధించిన సేవలు, ప్రజా పరిపాలన వంటివి కూడా తలసరి ఆదాయ రికార్డులో గణనీయమైన మద్దతు ఇచ్చాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తృతీయ రంగం 62.2% వాటాతో ప్రబలమైన రంగంగా నిలిచ్చింది

# 6 లైన్లకు పెరగనున్న విజయవాడ, హైదరాబాద్ రోడ్డు

**హైదరాబాద్ :**

హైదరాబాద్ - విజయవాడ నగరాలను అనుసంధానం చేసే నేషనల్ హైవే 65ను 4 నుంచి 6 వరుసలకు విస్తరించే పనుల విషయమై కీలక అప్డేట్ వచ్చింది. ఈ పనులను రెండు నెలల్లో ప్రారంభిస్తామని కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన కోమటిరెడ్డి రోడ్డు విస్తరణతో పాటు, 17 బ్లాక్‌స్పాట్లను సరిదిద్దాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వీటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. బ్లాక్‌స్పాట్ల మరమ్మతు పనులకు టెండర్లు పిలిచామని, వెంటనే పనులు మొదలుపెడతామన్నారని ఎంపీ కోమటిరెడ్డి వెల్లడించారు. ఈ పనులు ప్రారంభమై రోడ్డు విస్తరణ జరిగితే.. ప్రయాణం మరింత సులభం కానుంది. గంట ప్రయాణ సమయం ఆదా అవుతుంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65పై ప్రమాదాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దిద్దుబాటు పనులు చేపట్టాలని, వెహికల్ అండర్‌పాస్ (ఎజఖ) నిర్మాణం చేపట్టాలని గత కొంత కాలంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఏడాది ప్రారంభంలో రెండుసార్లు టెండర్లు పిలిచినా.. పనులు చేపట్టేందుకు ఒక్క కంపెనీ కూడా ముందుకు రాలేదు. కేంద్రం హైవేపై సమగ్ర సర్వే నిర్వహించి.. ఈ మార్గంలో 17 బ్లాక్‌స్పాట్‌లను గుర్తించింది. పనులు చేపట్టేందుకు రూ.450 కోట్లు మంజూరు చేసినా.. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. 6 లేన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు గడ్కరీ ఆమోదంఈ రోడ్డు విస్తరణ, బ్లాక్‌స్పాట్ పనులపై గతంలో పార్లమెంట్ వేదికగా నల్గొండ, భువనగిరి ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేవనెత్తారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రాలు కూడా సమర్పించారు. తాజాగా.. మరోసారి కోమటిరెడ్డి కేంద్రమంత్రి గడ్కరీని కలవగా ఆయన సానుకూలంగా స్పందించారు.

# బావమరిదిని కడతేర్చిన బావలు

**మెదక్**



మెదక్ జిల్లా కొల్చారం (మం) అప్పాజీపల్లిలో దారుణం జరిగింది. ఆస్తి కోసం బావమరిదిని ఇద్దరు బావలు చంపివేసారు. అందుకు మృతుడి తల్లి, అక్కలు సహకరించడం విశేషం. బావమరిది శేకులు(24) పేరుపై ఏడు పాయాల ఆలయం వద్ద కోటిన్నర రూపాయల విలువైన భూమి వుంది. ఆ భూమిని కాజేయాలని మృతుడి బావలు మర్డర్ స్కెచ్ వేసారు. ఇందుకు శేకులు తల్లి సహకరించింది. మంగళవారం కారులో ఇంటికి వచ్చిని ఇద్దరు బావలు బెడ్ రూంలో ఉన్న శేకులుపై ఒక్కసారిగా కర్రలతో దాడి చేసారు. దాంతో శేకులు అక్కడికక్కడే మృతిచెందాడు. రక్తపు మరకలు ఉన్న బట్టలను ఓ డ్రమ్ములో దాచిపెట్టి మృతదేహానికి వేరే బట్టలు వేసి తల్లి, ఇద్దరు బావలు ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసారు. గ్రామస్థులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది.

# విక్రమ్ రెడ్డి తోడ్పాటుతో ప్రజా సమస్యలు పరిష్కారం

**ఆత్మకూరు**



నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని కరటంపాడు పంచాయతీలో జగనన్న గడప గడప కార్యక్రమం లో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, ఆత్మకూరు రూరల్ మండల సచివాలయాల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు. ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వర్షం మొదలైన ఆగకుండా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయాల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కారం చేయడంలో ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవ చూపారని ఇంకా సమస్యలు మిగిలి వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో త్వరగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ జితేంద్ర స్థానిక నాయకులు, వాలింటర్లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రసాదాన్ని ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్

**యాదాద్రి**



యాదాద్రిలో చిరుధాన్యాల ప్రసాదం, బంగారం, వెండి నాణేల( డాలర్) విక్రయాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. వెబ్ పోర్టల్ , ఆన్ లైన్ టికెట్ సేవలను కుడా అయన ప్రారంభించారు. అంతకుముందు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రికి దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆలయ ఈఓ, అర్చకులు స్వాగతం పలికారు. శ్రీవారి ప్రధాన ఆలయంలో స్వయంబు దేవుడిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు మంత్రిని ఆశీర్వదించగా, ఆలయ ఈవో శ్రీస్వామివారి ప్రసాదాన్ని అందచేశారు.

# 25న ఢిల్లీకి పొంగులేటీ, జూపల్లి

**హైదరాబాద్ :**

అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించింది తెలంగాణ. దీనికి సంబంధించిన వేడి రాజుకుంటోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి ఇక ఎంతో సమయం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోంది. ఇందులో భాగంగా- ముఖ్యమంత్రి కేసీఆర్.. ఇప్పటికే జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టారు. నాగర్‌కర్నూలు, మంచిర్యాల, జోగులాంబ గద్వాల.. జిల్లాల్లో ఇటీవలే పర్యటించారు. కొత్తగా నిర్మించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు, బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆఫీసులను ప్రారంభించారు. ప్రగతి నివేదన పేరుతో నిర్వహించిన బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలపై వరాల జల్లును కురిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ జూలు విదిలిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి వచ్చేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుంటోంది. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని నిలువరించడానికి సర్వశక్తులను ఒడ్డుతోంది. కర్ణాటక ఫార్ములాను అనుసరించేలా వ్యూహాలపై కసరత్తు సాగిస్తోంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో చేరికలకూ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాలకు చెందిన సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావును పార్టీలో చేర్చుకోవడానికి అవసరమైన చర్యలన్నింటినీ పూర్తి చేసింది కాంగ్రెస్. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు పొంగులేటి. ఆ తరువాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారు గానీ అక్కడ ఎక్కువ కాలం పాటు కొనసాగలేకపోయారు. జూపల్లి కృష్ణారావు పరిస్థితీ అంతే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ.. ఆ పార్టీకి దూరం అయ్యారు. ఇప్పుడిక మళ్లీ సొంతగూటికి చేరబోతోన్నారు జూపల్లి. పొంగులేటితో కలిసి కాంగ్రెస్ కండువాను కప్పుకోవడానికి సమాయత్తమౌతోన్నారు. దీనికోసం వారిద్దరూ బుధవారం వేర్వేరుగా తమ అనుచరులతో భేటీ కానున్నారు. గర్ల్ ఫ్రెండ్ ను ఇలాకూడా చంపుతారా ?, మాట్లాడాలని ఆటో కుర్చోపెట్టిన ప్రియుడు? కాంగ్రెస్‌లో చేరబోతోన్న విషయాన్ని వారిద్దరూ ఈ భేటీ అనంతరం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం వారిని స్వయంగా కలుస్తారని తెలుస్తోంది. ఈ నెల 25వ తేదీన దేశ రాజధానిలో రాహుల్ గాంధీతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా కాంగ్రెస్ తీర్థాన్ని పుచ్చుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో షర్మిల సైతం త్వరలోనే కాంగ్రెస్‌లో చేరొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది.

మారిన కాంగ్రెస్ తీరు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వలసలతో వెలవెలబోతే.. చేరికలతో బీఆర్ఎస్ కిటకిటలాడింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా రివర్స్ అయ్యింది. ఎన్నాళ్లకెన్నాళ్లకు ఎన్నేళ్లు తిరిగొచ్చే మా ఇళ్లకు అన్న పాట చందంగా తయారైంది తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి. గత ఎనిమిదేళ్లుగా ఎగ్జిట్ తప్ప ఎంట్రీ అన్నదే తెలియని ఆ పార్టీకి ఇప్పుడు కుప్పతెప్పలుగా చేరికలు ఉంటున్నాయి.ఎనిమిదేళ్లకు పైగా పార్టీ నుంచి వెళ్లిపోయేవారే తప్ప పార్టీలోకి వస్తామంటూ తలుపుతట్టిన వారే లేదు. దానికి తోడు వరుస ఎన్నికలలో డిపాజిట్లు సైతం కోల్పోయి డీలా పడిన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు కొత్త జోష్ కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ తమదే నంటూ చెప్పుకోవడానికి కూడా ముఖం చెల్లనంతగా డీలా పడిన కాంగ్రెస్ కు ఇప్పుడు రాష్ట్రంలో డిమాండ్ పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత తొలి సారిగా ఆ పార్టీలో గెలుపు ధీమా కనిపిస్తోంది. ఇప్పటి వరకూ బాబ్బాబు రండి అంటూ ప్రత్యర్థి పార్టీలలోని అసమ్మతి నేతలను కాంగ్రెస్ బతిమలాడుకునే పరిస్థితి ఉండేది.అయితే ఇప్పుడు అది రివర్స్ అయ్యింది. పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ గూటికి చేరేందుకు క్యూ కడుతున్నారు. ఇప్పుడు చేరికలకు షరతులు పెట్టే స్థితిలో కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ ఏ షరతులు పెట్టినా సర్దుకు పోయేందుకు ఇతర పార్టీల నుంచి వస్తున్న వారు అంగీకరించేందుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ లో టికెట్ల లొల్లి కూడా ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున వలసలకు కారణమౌతోంది. పట్నం మహేందర్ రెడ్డి విషయమే తీసుకుంటే.. ఆయన గత ఎన్నికలలో రేవంత్ రెడ్డిని ఓడించడానికి కొడంగల్ పై పూర్తి కాన్సన్ ట్రేట్ చేశారు. రేవంత్ రెడ్డిపై తన తమ్ముడిని గెలిపించుకున్నారు.కానీ తన సొంత నియోజకవర్గంలో మాత్రం పరాజయం పాలయ్యారు. అక్కడ నుంచి విజయం సాధించిన పైలట్ రోహిత్ రెడ్డి ఆ తరువాతి పరిణామాలలో బీఆర్ఎస్ (అప్పుడు టీఆర్ఎస్) గూటికి చేరారు. ఇప్పుడు కేసీఆర్ పైలట్ రోహిత్ రెడ్డికే వచ్చే ఎన్నికలలో టికెట్ కన్ ఫర్మ్ చేశారు. దీంతో పట్నం మహేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయనలాగే బీఆర్ఎస్ లో చాలా మంది బలమైన నేతలకు టికెట్ దక్కే అవకాశాలు లేవు. సిట్టింగులకే టికెట్లు అంటూ ప్రకటించిన కేసీఆర్ ఆ తరువాత పని చేసే వారికే అంటూ చిన్న సవరణ చేసినా.. ఆపరేషన్ ఆకర్ష్ తో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చి చేరిన సిట్టింగులు ధీమాగా ఉంటే.. పార్టీ కోసం కష్టపడి మాజీలుగా ఉన్న వారంతా అసంతృప్తితో రగిలిపోతున్నారు.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ లో కి వచ్చే వారిలో టీఆర్ఎస్ అసంతృప్త నేతలే అధికంగా ఉంటారని అంటున్నారు. కాగా ఈ చేరికలు వచ్చే నెలలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనలో ఆయన సమక్షంలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మల్లు రవి నేతృత్వంలో రేవంత్ నియమించిన కమిటీ ఇప్పటికే కాంగ్రెస్ లో వచ్చి చేరే వారి జాబితాను సిద్ధం చేసే పనిలో ఉంది.

# కాంగ్రెస్ వర్సెస్ టీఆర్ఎస్

**నల్గొండ :**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర నల్గొండ జిల్లాలో కాక పుట్టిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమే టార్గెట్‌గా కాంగ్రెస్ నేతలు విమర్శలు ఎక్కుపెట్టడంతో బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తగ్గేదేలే అంటూ సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఒక వైపు కర్ణాటక ఫలితాలు.. మరోవైపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో.. టీ కాంగ్రెస్‌లో మరింత జోష్ పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భట్టి పాదయాత్ర ఎంటీ తర్వాత రాజకీయంగా ప్రకంపనలు రేగుతున్నాయి. నల్గొండ అభివృద్ధి, బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై భట్టి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నల్గొండ జిల్లాలో తన పాదయాత్రలో కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శల దాడిని కొనసాగిస్తున్నారు భట్టి విక్రమార్క. కేంద్ర విచారణ సంస్థల నుంచి కుటుంబాన్ని కాపాడుకునేందుకే సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ భట్టి ఆరోపించారు. కుటుంబ ప్రయోజనాల కోసమే లొంగిపోయి లాలూచీ పడడం వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను అడగలేక పోయారనీ విమర్శించారు.పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాటలను జనం నమ్మే స్థితిలో లేరని ఆయన విమర్శించారు. ఃఖీను శంకరగిరి మాన్యాలకో, బంగాళా ఖాతంలోనో పడేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. బీఆర్ఎస్ నేతలు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారని, వారికి సీఎం కేసీఆర్ అడ్డుకట్ట వేసేందుకు యత్నిస్తున్నారని భట్టి చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిపై గుత్తా, సుఖేందర్ రెడ్డి మంత్రి జగదీష్ రెడ్డిలకు సోయలేదన్నారు. భట్టీ కామెంట్స్ బీఆర్ఎస్‌లో కాకరేపాయి. ఆయన వ్యాఖ్యలపై మంత్రి జగదీశ్‌రెడ్డి ఘాటుగానే స్పందించారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండలో జరిగిన విద్యాదినోత్సవం సంబరాల్లో పాల్గొన్న జగదీశ్‌రెడ్డి.. బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే క్షమాపణ చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జరిగిన అభివృద్ధిని నిరూపిస్తే కాంగ్రెస్ నేతలు ముక్కులు నేలకు రాస్తారా? అంటూ సవాల్ విసిరారు. తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధికి దశాబ్ది ఉత్సవాలే నిలువెత్తు తార్కాణమన్నారు.మొత్తంగా.. కర్ణాటక గెలుపు తర్వాత జోష్ మీదున్న కాంగ్రెస్ నేతలు.. బీఆర్ఎస్‌ను గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. ఐతే..తెలంగాణ అవతరణ దినోత్సవాల జోష్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్ విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. దీంతో నల్గొండ పొలిటికల్ పిక్చర్ ఆసక్తిగా మారింది

# యోగ తో మానసిక శారీరక సమస్యలు తొలగిపోతాయి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని**

ప్రతి రోజు యోగ చేయడం వల్ల మానసిక, శారీరక సమస్యలు దూరమవుతాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.బుధవారం మంథని పట్టణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగను ప్రతి ఒక్కరూ మన దైనందిన జీవితం లో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ప్రతి రోజు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.మన సనాతన ధర్మం లో యోగ ఒక అద్భుత సృష్టి అని,మన ప్రధాన మంత్రి



నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు యోగ యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తున్నారని అన్నారు. మన భారత దేశం లో పుట్టిన యోగ కళ నేడు ప్రపంచమంతట విస్తరించడం మనదేశానికి గర్వకారణం అన్నారు ఈకార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వినర్ నాంపల్లి రమేష్,మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి సబ్బాని సంతోష్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదశివ్, చీదురాల మధుకర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు దాసరి శ్రవణ్ లు పాల్గొన్నారు.

# సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి**

సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణతో కలిసి పాల్గొని త్రాగునీరు, ప్రహరీగోడ, మరుగుదొడ్లు, విద్యుత్ లైట్లు, గ్రీన్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డిజిటల్ తరగతులు,తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఫర్నీచర్అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించా రు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఎగుర వేశారు. శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తూ ప్రైవేటుకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను 17 లక్షల 90 వేలతో, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను 48 లక్షల 69 వేల వ్యయంతో మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేశామని అన్నారు.

విద్యార్థులు కలిసి భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, ప్రతి తరగతి గదిలో ఫాన్స్ లైటింగ్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునిక టాయిలెట్ల నిర్మాణం, పాఠశాలకు పెయింటింగ్, కిచెన్ షెడ్ నిర్మాణం, విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు మొదలగు పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో దాదాపు 7500 కోట్లు పైగా ఖర్చు చేస్తూ మన ఊరు మన బడి కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ రూపొందించారని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో మొదటి దశలో 191 పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఉన్నత తరగతుల్లో చదివి విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులువుగా అందాలనే ఉద్దేశంతో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నామని, ఢిల్లీ స్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.

గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ పాఠశాలలపై శ్రద్ధ వహించలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాణ్యమైన విద్య ప్రతి పేదవాడికి అందాలనే ఉద్దేశంతో గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశారని, ప్రతి ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కోసం ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, సాగునీరు, కులవృత్తుల ప్రోత్సాహం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసిందని, విద్యపై సైతం శ్రద్ధ వహించి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే మిగిలిన రాష్ట్రాలకు వైద్య, సంక్షేమ, విద్యా రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని, ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం వల్ల ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల స్థితిగతులలో కీలక మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద 12 రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నామని, వీటికి అదనంగా విద్యార్థులలో పుస్తకాలు చదివే అలవాటు పెంచే దిశగా రీడింగ్ రూమ్ లను ప్రారంభిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత తరగతులు చదివే విద్యార్థుల కోసం డిజిటల్ లెర్నింగ్ ప్రారంభించామని, పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేస్తున్నామని, ఐ.ఎఫ్.పి. ప్యానెల్స్ ను ప్రవేశపెట్టామని , పోటీ ప్రపంచంలో మన విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించామని కలెక్టర్ పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లి పాఠశాల నుంచి మంచి ఉత్తీర్ణత శాతం వచ్చే విధంగా ఉపాధ్యాయు లు మరింత శ్రద్ధతో పని చేయాలని, జూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు ధీటుగా అడ్మిషన్స్ కోసం ప్రజలు క్యూ కడతారని, ఆ దిశగా బ్రాహ్మణపల్లి పాఠశాలను సైతం తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, ఎంపీపీ బండారి స్రవంతి, ఎంపిటిసి. నిర్మల, సర్పంచ్ మల్లేశం, ఎంపీడీఓ రాజు, ఎం.ఈ.ఓ. సురేందర్, ఎంపీఓ సుదర్శన్, పంచాయతీ రాజ్ డి.ఈ. శంకరయ్య, ఏ.ఈ. -పి. మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో మానసిక ప్రశాంతత.. సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు**

**విజయనగరం**

రాజీవ్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

మనిషి జీవన శైలిపై అత్యంత ప్రభావం చూపే యోగా సాధనతో మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు పేర్కొన్నారు. అన్ని రకాలుగా ఉత్తమ ఫలితాలు అందించే యోగా సాధనను నిత్య జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. యోగాతో సకల సౌభాగ్యాలు కలుగుతాయని, రోజూ చేయటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖ, క్రీడా ప్రాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ ఇండోర్ స్టేడియంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, డీఆర్డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి, క్రీడాప్రాధికార సంస్థ, యువజన సర్వీసులు శాఖ, ఇతర జిల్లాస్థాయి అధికారులు వివిధ ప్రక్రియలకు చెందిన యోగాసనాలు వేశారు. యోగా నిపుణులు ఉషారాణి, శ్రీనివాస్, సుందర శివరాం యోగాసనాలపై అవగాహన కల్పించారు. అధికారుల చేత చలన క్రియలు, యోగాసన ప్రక్రియలతో పాటు కపాలభాతి, ప్రాణాయామం, ధ్యానం చేయించి వాటి ఆవశ్యకతను తెలియజేశారు.

కార్యక్రమంలో ఆయుష్ విభాగం జిల్లా అధికారి డా. వరప్రసాద్, సెట్విజ్ సీఈవో రాంగోపాల్, డీఆర్డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, డిప్యూటీ డీఎండహెచ్వో డా. ఎన్. సూర్యనారాయణరావు, తిరుమల మెడికవర్ ఆసుపత్రి ప్రతినిధి వెంకటేశ్వరరావు, ఇతర వైద్యులు డా. చైతన్య స్వప్న, డా. రజితా రాయ్, డా. కిశోర్, డా. సత్యేంద్రకుమార్, డా. సీహెచ్. మహేశ్, వీఎన్. పద్మకుమార్, డీఎస్డీవో, ఆయుష్, యువజన సర్వీసుల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్జరీ కోసం 2.50 లక్షల ఎల్ఓసి అందజేసిన మంత్రి

**హైదరాబాద్**


బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం అమీర్ నగర్ గ్రామానికి చెందిన హరికుప్పల చిన్నయ్య గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నడు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు 2.50 లక్షల రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించి...ఎల్ఓసి కాపీ ని పేషంట్ తమ్ముడు హరికుప్పల సంతోష్ కు మంత్రి అందజేశారు. నిరుపేదలమైన మాకు గుండె ఆపరేషన్ కొరకు 2.50 లక్షల ఒూఅ మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**డోన్**

డోన్ పట్టణం, పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షత వహించగా అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి రవీంద్ర శర్మ విద్యార్థులకు యోగా ఆసనాలు చేయించడం జరిగింది,ఈ సందర్భంగా రవీంద్ర శర్మ మాట్లాడుతూ యోగా జీవితం లో ఒక భాగం కావాలన్నారు, మన శరీరం ఒత్తిడికి గురి కాకుండా ఉండడం కోసం, మనశ్శాంతి



కోసం, శారీరకంగా ఎదుగుదల కోసం, ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని సీనియర్ ఉపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకటరమణ,ఎన్.ఎస్.బాబు, వెంకట లక్ష్మి, అనంత శ్రీనివాసులు, రాధ, అల్లిపిర, భూ కాంత్ రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, సుభాన్, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాశ్ రెడ్డి, భారతి, లక్ష్మి ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రీధర్ బాబు విజయానికి కృషి చేయాలి

**కమాన్ పూర్**



రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ళ శ్రీధర్ బాబును అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు కోరారు. మంగళవారం-రొంపికుంట కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలి వైనాల రాజు కోరారు. ఏఐసిసి సెక్రెటరీ మంథని ఎమ్మెల్యే గౌరవ శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాను ప్రకారం రొంపి కుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు ఆధ్వర్యంలో రొంపికుంట గ్రామంలోని గ్రామ శాఖ అధ్యక్షునిగా కోలా నరేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో రొంపుకుంట గ్రామ సర్పంచ్ కటకం రవీందర్ ఉప సర్పంచ్ గుమ్మడి సతీష్ మాజీ సర్పంచ్ కుందారపు బాపు మాజీ ఎంపిటిసి కటకం నారాయణ మాజీ ఎంపిటిసి చొప్పరి గట్టయ్య సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీ మూర్తి కోల నర్సాగౌడ్ పులిపాక శ్రీనివాస్ మరియు కమాన్పూర్ మాజీ సర్పంచ్ దాసరి గట్టయ్య మైనార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం శ్రీనివాస్ ఇరువురాల శేఖర్ చొప్పరి శేఖర్ కాంగ్రెస్ నాయకులు భూసా తిరుపతి బొజ్జ సతీష్ మామిడి రాజు సయ్యద్ ఇక్బాల్ కుక్క రవి నగునూరి నరసయ్య గుమ్మడి రాములు ఎండి జమీర్ గొట్టి శీను గొట్టి సతీష్ కుందారపు శంకరయ్య గుమ్మడి సంజీవ్ పడాల మల్లేష్ గాండ్ల రాజయ్య గుమ్మడి వెంకటేశం వడ్లకొండ రాజయ్య గొట్టి జోగులు కుండి నరేష్ ఎండి అఫ్జల్ కోలా తిరుపతి గుమ్మడి అనిల్ దురిశెట్టి సంతోష్ నల్గొండ వినోద్ గుమ్మడి శ్రీనివాస్ భద్రపు శంకరయ్య గన్నవరం నరసయ్య మిరాల రాజు బొడ్డుపల్లి కనకయ్య బొడ్డుపల్లి లక్ష్మణ్ కుందారం సంతోష్ వడ్లకొండ ఆబి ఎండి ఫారూఖ్ ఎండి ఇమ్రాన్ గుమ్మడి రాజకుమార్ గుమ్మడి సతీష్ గుమ్మడి ప్రకాష్ మిడిపల్లి బద్రి గుమ్మడి శ్రీనివాస్ మరియు పెద్ద సంఖ్యలో రొంపుకుంట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం

**ఫుట్ పాత్ లపై ఆక్రమణలు**

**తొలగించండి -కమిషనర్ హరిత**



వినాయక సాగర్ వద్ద నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ ను ఆధునిక వసతులతో ఉండేలా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కరకంబాడి మార్గంలో గల వినాయక సాగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి నగరపాలక సంస్థ కమిషనర్ పరిశీలించారు. పనులు సకాలంలో జరగక పోవడం పట్ల కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సాగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదికారులను ఆదేశించారు. లాన్ లు, గార్డెనింగ్ పనులు బాగా చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పబ్లిక్ అనౌన్స్ మెంట్ సిస్టమ్, సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఐలాండ్ వెళ్ళే మార్గంలో బారికెడ్ మధ్య ఎక్కువ గ్యాప్ ఉందని పిల్లలకు ఇబ్బందులు లేకుండా డబుల్ బారికేడ్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్లే ఏరియా చుట్టూ రెయిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సాగర్ లోపల ఉన్న చెత్తను తొలగించే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ ఫూల్ పనులను పరిశీలించారు. అత్యాధునిక వసతులతో ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. పక్కనే ఉన్న ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించి మరమ్మత్తులు త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లీలామహల్ కూడలి నుండి కరకంబాడి మార్గంలో ఫుట్ పాత్ లు, డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. ఫుట్ పాత్ ల ఆక్రమణలు తొలగించాలన్నారు. అలాగే డ్రైనేజీ కాలువల పై కప్పు లేని ప్రాంతంలో గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# యోగాను జీవనవిధానంగా మార్చుకోవాలి

**సిద్దిపేట**



సిద్దిపేట లో అంతర్జాతీయ యోగా దినోత్సవం లో మంత్రి హరీష్ రావు పాల్గొన్ఆనరు. మంత్రి మాట్లాడుతూ యోగ ను మన జీవనవిధానం గా మార్చుకోవాలి. యోగ అన్ని రకాల వ్యాధుల కు చెక్ పెట్టవచ్చు. ఈ మధ్య కాలంలో బీపీ షుగర్ లాంటి వ్యాధుల పెరుగుతున్నాయి. ఆరోగ్యం కాపాడు కోవాలి ఆరోగ్యం కోసం యోగ. ఖర్చు లేని పని యోగ సాధన. అందరము ఎంతో బిజీగా ఉన్నామని ఆరోగ్యాన్ని నిర్లక్షం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు యోగ ఆసనాలు ప్రాణాయామం నేర్పిస్తున్నాం. మెడికల్ కాలేజీలో యోగాను ఒక బాగంగా చేశామని అన్నారు. పిల్లలకు యోగ కాన్సంట్రేషన్ పెంచుతుంది. మన యోగ ప్రపంచ దేశాల లో చేస్తున్నారు. ప్రపంచం యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని పొందింది. ఆరోగ్య తెలంగాణ అంటే గొప్ప వైద్య సేవలు అందించడం కాదు.రోగం రాకుండా కాపాడుకోవడం. 7.4 గ్రీన్ కవర్ తో దేశంలో మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం కాలుష్యాన్ని తగ్గించడానికి అన్ని స్థాయిలలో అమలుచేస్తున్నరని అన్నారు.

క్యాన్సర్ పేషంట్స్ బ్రీతింగ్ ఎక్సర్సైజ్ చేస్తూ వారు ఆ వ్యాధిని అధిగమిస్తున్నా రు. ఆరోగ్యమే మహాభాగ్యము అనే సామెత ఊరికే రాలేదు. ఆరోగ్యం కాపాడుకోవాలి లేక పోతే బీపీ, సుగర్ లాంటి వ్యాధులు మనిషిని క్రమంగా పాడుచేస్తుంది. - ప్రతీ మనిషి ఇంకో పది మంది కి యోగ చేపించాలి. సిద్దిపేట అనేక రంగాలలో అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంది ఆరోగ్యం లో కూడా మనం ముందుండాలి. ప్రతీ లీడర్ తమ తమ గల్లీలో యోగ చెపించాలి. చేసే ప్రతి వ్యక్తికి మ్యాట్ ఇస్తాను. - అందరము కలిసి ఆరోగ్య సిద్దిపేట ను సాధిద్దామని అన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కాకినాడ**



యోగా వెలకట్టలేని అమూల్యమైన పురాతన భారతీయ సంప్రదాయమని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగ గురువు దంగేటి సత్యనారాయణ రావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరం, మనసును ఒకటిగా చేసి ఆలోచనలను యోగాతో నియంత్రించవచ్చని అన్నారు. త్రినాధ్ మాట్లాడుతూ యోగా అనేది మన భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసమని అన్నారు. మన ఆరోగ్యానికి, శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం యోగా అని అన్నారు. పి. పార్థసారథి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి ఏటా జూన్ 21న జరుపుకుంటున్నామని అన్నారు. యోగా చేయడం వల్ల కండరాలు సాగుతాయని, ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. అధిక రక్తపోటు తగ్గుతుందని, గుండె కొట్టుకునే వేగం క్రమబద్ధం అవుతుందని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో యోగ గురువులు దంగేటి సత్యనారాయణ రావు, త్రినాధ్, పి. పార్థసారథిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఏసుబాబు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఎస్ శ్రీ నగేష్ ,చింతపల్లి సుబ్బారావు, రేలింగి బాపిరాజు చంద్రరావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో దారుణం.. మాట్లాడాలని ప్రియురాలిని టీ స్టాల్‌కు పిలిచి

**హైదరాబాద్ :**



గండిపేట మండలం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ప్రియురాలిని ఓ యువకుడు కత్తితో పొడిచిన ఘటన సంచలనం రేపింది. గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన వాసవి, గణేష్‌లు హైదరాబాద్‌కు ఉద్యోగాల నిమిత్తం వచ్చారు. వాసవి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాగా.. గణేష్ జొమాటోలో పని చేస్తున్నాడు. వీరిద్దరూ కొన్ని సంవత్సరాలుగా ప్రేమించు కుంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం వీరిద్దరూ కలుసుకుంటూ ఉంటారు. కానీ గత రాత్రి నార్సింగి టీ గ్రిల్ హోటల్ వద్దకు పిలిచాడు. ఆమె హోటల్ వద్దకు వచ్చింది. ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం నడిచింది. దీంతో గణేష్ ఒక్కసారిగా తన బ్యాగ్‌లో నుంచి కత్తిని తీసి హెను పొడిచి పారిపోయాడు. వాసవి మెడ, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ తరువాత భయంతో 100కి ఫోన్ చేసి హాస్పిటల్‌కి తరలించాడు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ ఫ్లై ఓవర్ పనుల్లో అపశ్రుతి

**ర్యాంపు కూలి పదిమందికి గాయాలు**

**హైదరాబాద్ :**

ఎల్బీ నగర్‌లోని సాగర్ రింగ్‌రోడ్డు కూడలి వద్ద ఘోర ప్రమాదం జరిగింది. నిర్మాణ పనుల్లో ఉన్న ఫ్లైఓవర్ ర్యాంప్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ రోజు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. పిల్లర్ల మధ్య ఇనుప ర్యాంప్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలంలో కొంత మంది గాఢ నిద్రలో ఉండగా ఘటన జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో 8 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన కార్మికులంతా బీహార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందించిన వెంటనే రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటీన సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన కార్మికుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.3 జేసీబీల సహాయంతో శిధిలాలను తొలగిస్తున్నారు. గత 3 గంటలుగా సహాయక పనులు కొనసాగుతున్నాయి. ఫ్లైఓవర్ కూలిపోవడానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. సాగర్ రింగ్‌రోడ్డులో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతోంది. మంగళవారం రాత్రి బైరామల్‌గూడ వద్ద ఫ్లై ఓవర్ ర్యాంపు కూలింది. ఈ దుర్ఘటనలో పదిమంది కూలీలుకు చిక్కుకుపోయారు. అక్కడే పని చేస్తున్న మిగతా వాళ్లు, కాంట్రాక్ట్ అధికారులు వారిని వెలికి తీశారు. అనంతరం వారిని ఆసుపత్రికి తరలించారు. వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఫ్లై ఓవర్ ర్యాంపు కూలిన ప్రమాదం గాయపడిన వారంతా బీహార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూలీలుగా గుర్తించారు. పిల్లర్లపై ఇనుప వంతెనను సెట్ చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటన అర్ధరాత్రి జరగడంతో పెను ప్రమాదం తప్పింది అనుకోవాలి. చాలా మంది ఈ ఫ్లైఓవర్ కింద నుంచి వాహనాదారులు వెళ్తూ ఉంటారు. జనాలు తిరిగే టైంలో జరిగి ఉంటే ప్రమాద స్థాయి మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు అంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పాట్‌ను సందర్శించారు. అక్కడి వారితో మాట్లాడారు. అసలు ఏం జరిగిందో తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కూడా పరామర్శించారు. ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేజర్ ప్రాజెక్టు అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ పనులను పరిశీలిస్తున్నారు.

# బీసీ కులాల వారికి 15న లబ్దిదారులకు రూ.1 లక్ష చెక్కు


**హైదరాబాద్ :**


తెలంగాణలో బీసీ కుల వృత్తి, చేతివృత్తిదారులకు ప్రభుత్వం షాకింగ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీసీలను ఆదుకునేందుకు రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. అయితే పథకానికి అర్హులైన వారికి దరఖాస్తుల కోసం ఇచ్చిన ముగిసింది. దరఖాస్తు ప్రక్రియలో జాప్యం అవుతుందని, తుది గడువు పొడిగిస్తారని భావించిన లబ్దిదారులకు నిరాశే ఎందురైంది. దరఖాస్తులకు గడువు పొడించేది లేదని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. దరఖాస్తులు పరిశీలించిన అనంతరం లబ్ధిదారులకు జులై 15న చెక్కులు పంపిణీ చేస్తామని చెప్పారు .దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బీసీలకు లక్ష రూపాయలు సాయం అందిస్తామని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసినమంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ కమిటీ విధి విధానాలు రూపొందించింది. బీసీ కుల వృత్తి, చేతివృత్తిదారుల నుంచి జూన్ 6 నుంచి దరఖాస్తులు స్వీకరించింది ప్రభుత్వం. కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉండగా.. వాటి కోసం ప్రభుత్వ కార్యాలయాలకు బీసీ వర్గాల లబ్దిదారులు క్యూ కట్టారు. పడిగాపులు కాసినా తమకు కావాలసిన పత్రాలు చేతికి అందకపోవడంతో బీసీలకు రూ.1 లక్ష సాయానికి లబ్దిదారులు చాలా మంది అప్లై చేసుకోలేకపోయారు. ఆన్ లైన్లో అప్లై చేసేందుకు సైతం ఇబ్బందులు ఎదురయ్యాయని కొందరు లబ్దిదారులు వాపోయారు. ఈ క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన తుది గడువు నేడు (మంగళవారం) ముగిసింది. తమ కష్టాలు చూస్తున్న ప్రభుత్వం దరఖాస్తుల తుది గడువును పొడిగిస్తుందని లబ్దిదారులు భావించారు. కానీ దరఖాస్తుల గడువు ముగిసిందని, ఈరోజు వరకు దరఖాస్తు చేసిన వారి అప్లికేషన్లు మాత్రమే పరిశీలిస్తామని మంత్రి గంగుల చేసిన ప్రకటనతో వారికి షాకిచ్చినంత పనైంది. ప్రతినెల 15వ తేదీన లబ్దిదారులకు రూ.1 లక్ష చెక్కులను అందిస్తామన్నారు. దాదాపు 5 లక్షల వరకు అప్లికేషన్లు వచ్చుంటాయని, వాటిని పరిశీలించి అర్హులైన వారికి చెక్కులు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని మంత్రి గంగుల తెలిపారు. అప్లికేషన్లు చెక్ చేసి, ఎంక్వైరీ చేయడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందని వివరించారు. సర్వర్లు మొరాయిస్తున్నాయని దరఖాస్తులకు ఇబ్బంది అవుతుందని షాబాద్, షాద్ నగర్ రహదారిపై లబ్దిదారులు ఆందోళన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ఎమ్మార్వో ఆఫీసుల వద్ద బీసీ వర్గాలకు చెందిన వారు ప్రభుత్వం అందించే రూ.1 లక్ష ఆర్థిక సాయం కోసం క్యూ కట్టారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు కానీ వారి వద్ద ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించడంతో ఒక్కసారిగా తహశీల్దార్ కార్యాలయాలకు బీసీలు క్యూ కట్టారు. సర్వర్లు మొరాయించడంతో పత్రాలు ప్రింట్ తీసుకోవడానికి వీలు కాలేదని కొందరు వాపోతుంటే, డెడ్ లైన్ పొడిగిస్తే అర్హులమైన తాము ప్రభుత్వం అందించే లక్ష సాయం పొందడానికి దరఖాస్తు చేసుకుంటామని కోరుతున్నారు.

# ఇంజనీర్ చెంప పగులగొట్టిందో మహిళా ఎమ్మెల్యే

**ముంబై :**

అందరూ చూస్తుండగానే సివిల్ ఇంజనీర్ చెంప పగులగొట్టిందో మహిళా ఎమ్మెల్యే. అక్రమ కట్టడాల కూల్చివేత విషయమై ఇంజనీర్‌పై ఎమ్మెల్యే చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర థానే జిల్లా పరిధిలోని కాశిమీరాలోని పెంకర్‌పాడ ప్రాంతంలో వర్షాకాలానికి ముందు ఆక్రమణ నిరోధక స్క్వాడ్ కూల్చివేత డ్రైవ్‌ను చేపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణంగా గుర్తించిన ఓ ఇంటిని ఇద్దరు ఇంజనీర్లు కూల్చివేశారు. ఈ విషయమై మీరా భయందర్ జిల్లా ఎమ్మెల్యే గీతా జైన్ ఇంజనీర్లను ప్రశ్నించారు. నివాస నిర్మాణాలను ఇంజనీర్లు ఎలా ధ్వంసం చేస్తారని జైన్ ప్రశ్నించారు.వర్షాకాలానికి ముందు ఆ ఇంటిని కూల్చివేయండం వల్ల బాధిత మహిళ కుటుంబం రోడ్డున పడిందన్నారు. వర్షాకాలంలో నివాస నిర్మాణాలను కూల్చివేతను నిషేధించే ప్రభుత్వ తీర్మానం (ఉఖీ) గురించి వారికి గుర్తు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఎమ్మెల్యే జైన్ ఇద్దరు ఇంజనీర్లను తిట్టడం కనిపిస్తుంది. అనంతరం ఆమె ఇంజనీర్ చొక్కా పట్టుకుని అతని చెంపపై కొట్టడం కనిపిస్తుంది. సదరు జూనియర్ ఇంజినీర్ మీరా భయందర్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంబీఎంసీ) కార్పొరేషన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నాడు.వీడియో వైరల్‌గా మారడంతో ఎమ్మెల్యే దీనిపై స్పందించారు..













Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950